



# EVENING EDITION

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

4PM
www.suryaa.com
ఆదివారం
06-04-2025
పేజీలు: 02


## ఐపీఎల్‌లో నేడు



సన్‌రైజర్స్ VS గుజరాత్
హైదరాబాద్,
రాత్రి: 7.30



స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్‌లో..

## ఐపీఎల్ పాయింట్ల పట్టిక

| టీమ్ | మ్యాచ్‌లు | విన్ | లాస్ | పాయింట్స్ |
|---|---|---|---|---|
| ఢిల్లీ | 3 | 3 | 0 | 6 |
| పంజాబ్ | 3 | 2 | 1 | 4 |
| ఆర్సీబీ | 3 | 2 | 1 | 4 |
| గుజరాత్ | 3 | 2 | 1 | 4 |
| కోల్‌కత్తా | 4 | 2 | 2 | 4 |
| లక్నో | 4 | 2 | 2 | 4 |
| రాజస్థాన్ | 4 | 2 | 2 | 4 |
| ముంబై | 4 | 1 | 3 | 2 |
| చెన్నై | 4 | 1 | 3 | 2 |
| సన్‌రైజర్స్ | 4 | 1 | 3 | 2 |



ఆరెంజ్ క్యాప్
201
ఐపీఎల్ అత్యధిక రన్స్




పర్పుల్ క్యాప్
10
ఐపీఎల్ అత్యధిక వికెట్స్



## మేడ్చల్ జిల్లాలో 300 కిలోల గంజాయి పట్టివేత

ఇతర ప్రాంతాల నుండి నగరానికి భారీ మొత్తంలో తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఇతర ప్రాంతాల నుంచి నగరానికి తరలిస్తున్నారని పక్క సమాచారం అందడంతో రంగంలోకి దిగిన ఎస్‌వోటి, శామీర్‌పేట్ పోలీసులు శామీర్‌పేట్ ఓఆర్‌ఆర్ వద్ద ఆదివారం తెల్లవారు జామున సుమారు 300 కిలోల గంజాయిని పట్టుకున్నారు. గంజాయితో పాటు తరలిస్తున్నవారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. పూర్తి వివరాలను సాయంత్రం ప్రెస్ మీట్‌లో వెల్లడించనున్నట్లు సీఐ శ్రీనాథ్ తెలిపారు.

## తిరుపతిలో చిక్కిన చిరుతపులి



తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) పరిసర ప్రాంతాలలో గత కొంతకాలంగా సంచరిస్తున్న చిరుతపులి ఎట్టకేలకు పట్టుబడింది. ఎస్వీయూ క్యాంపస్‌లో అటవీ శాఖ ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కింది.చిరుతను అటవీ సిబ్బంది ఎస్వీ జూపార్క్ కు తరలించారు. చిరుత సంచారంతో అటవీ శాఖ ఉన్నతాధికారులు పలు ప్రాంతాలలో బోన్లను ఏర్పాటు చేశారు. అయితే, బోనులో చిక్కకుండా చిరుత తప్పించుకు తిరుగుతోంది. ఇటీవల ప్రధాన గ్రంథాలయం వెనుక భాగంలో ఒక జింక పిల్లపై చిరుత దాడి చేసింది. దీంతో విశ్వవిద్యాలయంలో ఉదయం 7 గంటల లోపు, సాయంత్రం ఆరు గంటల తర్వాత ఎవరూ సంచరించవద్దని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో చిరుత బోనులో చిక్కింది.



## కార్యకర్తలే మా పార్టీకి వెన్నెముక..

# బీజేపీ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రధాని

దేశంలోని ప్రజలందరూ బీజేపి సుపరిపాలనను చూస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల పార్టీ సాధించిన అనేక చారిత్రాత్మక విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. బీజేపీ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. దేశ పురోగతికి, 'వికసిత్ భారత్' స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నామని ప్రధాని చెప్పారు.కార్యకర్తలే తమ పార్టీకి వెన్నెముకని, వారి శక్తి, ఉత్సాహం ప్రేరణాదాయకమని ప్రధాని మోదీ అన్నారు. కొన్ని దశాబ్దాలుగా పార్టీ బలోపేతం కోసం తమ జీవితాలను అంకితం చేసినవారి సేవలు మరువలేనివని చెప్పారు. దేశ ప్రజలు తమ పార్టీ సుపరిపాలన అజెండాను చూస్తున్నారని, ఇటీవలి సంవత్సరాల్లో మేం సాధించిన విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నో విజయాలు సాధించామన్నారు. సమాజ సర్వతోముఖాభివృద్ధి దిశగా తమ ప్రభుత్వాలు సేవ చేస్తుంటాయని ప్రధాని ట్వీట్ చేశారు. కాగా బీజేపీని 1980లలో స్థాపించారు. 1984లో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ కేవలం రెండు లోక్‌సభ స్థానాలను మాత్రమే గెలుచుకుంది. అయితే ఆ తర్వాత అటల్ బిహారీ వాజ్‌పేయీ, ఎల్‌కే అద్వానీల నాయకత్వంలో అంచెలంచెలుగా ఎదిగింది. ఆ విధంగా 1990లలో మిత్రపక్షాలతో కలిసి అధికారంలోకి వచ్చింది. అనంతరం 2014 నుంచి ప్రధాని మోదీ నేతృత్వంలో వరుసగా మూడోసారి కేంద్రంలో కొలువుదీరింది. కాగా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి అమిత్ షా సైతం శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.

**దేశ ప్రజలకు ప్రధాని శ్రీరామ నవమి శుభాకాంక్షలు**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరాముని ఆశీస్సులు దేశ ప్రజలకు అన్ని ప్రయత్నాల్లో మార్గనిర్దేశనం చేస్తూనే ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఆదివారం ఆయన తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు చెప్పారు.'అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు. ప్రభు శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ మనపై



ఉంటాయి. మన అన్ని ప్రయత్నాలలో ఆ స్వామి మనకు మార్గనిర్దేశనం చేస్తుంటారు' అని ప్రధాని పోస్ట్ చేశారు. కాగా ప్రధాని మోదీ ఇవాళ రామేశ్వరాన్ని సందర్శించనున్నారు. అక్కడి రామనాథస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం అద్భుతమైన ఇంజినీరింగ్ టెక్నాలజీతో నిర్మించిన పంబన్ బ్రిడ్జిని ప్రారంభించనున్నారు.



## జగమంతా రామమయం.. భద్రాచలం సీతారాముల కల్యాణం

సీతారామం.. భద్రాచలం.. దేవదేవుడి కల్యాణం.. చూతము రారండి అంటూ లక్షలాది భక్తులు దక్షిణ అయోధ్య బాట పట్టారు. శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరుగుతోంది.. మిథిలా స్టేడియం వేదికగా.. రాములోరి కల్యాణ క్రతువు జరుగుతోంది..సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా భద్రాచలం చేరుకున్నారు. రాములవారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. రాములోరి కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియం భక్తులతో కిక్కిరిసింది. ఇప్పటికే పలువురు ప్రముఖులు సైతం రాములోరి కల్యాణానికి విచ్చేశారు. మంత్రి కొండా సురేఖ, సీఎస్ శాంతికుమారితో పాటు పలువరు సినీ, రాజకీయ ప్రముఖులు భద్రాచలం వచ్చారు. ఇటు భక్తులతో కిటకిటలాడుతోంది మిథిలా స్టేడియం. కల్యాణ మహోత్సవానికి వచ్చే భక్తుల కోసం మూడు లక్షల లడ్డూలను దేవస్థానం అధికారులు సిద్ధం చేశారు. వీటిని 28 కౌంటర్ల ద్వారా భక్తులకు విక్రయించనున్నారు. అలాగే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 1,800 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. రాములవారి పెళ్లి లోకానికే పండుగ అన్నారు శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథర్ రామానుజ జీయర్ స్వామిజీ. ప్రపంచశాంతి కోసం రామనామం జపించాలన్నారు.





## ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికాలో నిరసనలు

అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వ్యతిరేకంగా వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 50 రాష్ట్రాల నుంచి ప్రజలు ఈ ఆందోళనలలో పాల్గొన్నారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక జరిగిన అతిపెద్ద నిరసన కార్యక్రమం ఇదేనని అక్కడి రాజకీయ వర్గాలు తెలిపాయి. ముందుచూపు లేకుండా ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల వాణిజ్య యుద్ధాలు జరుగుతాయని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తూ మస్క్ తీసుకున్న నిర్ణయంపైనా నిరసన వ్యక్తం చేశారు. 'హ్యాండ్స్ ఆఫ్!' పేరుతో దేశవ్యాప్తంగా 1,200 పైగా ప్రదేశాలలో నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నారు.


## టూరిజం పై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం



కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ టూరిజం పాలసీ 2024-25లో భాగంగా రాష్ట్రానికి వచ్చే పర్యాటక ప్రాజెక్టుల ప్రతిపాదనలను సమీక్షించేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ టూరిజం అథారిటీ సీఈవో ఛైర్మన్‌గా ఎనిమిది మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్థిక శాఖలోని పీపీపీ నిపుణుడు షాలెం రాజును ఈ కమిటీలో సభ్యుడిగా ప్రభుత్వం నియమించింది.ఈ కమిటీ 2024-25 పర్యాటక పాలసీలో భాగంగా పెట్టుబడి ఆధారంగా భూ కేటాయింపులు, ఇతర ప్రోత్సాహకాలను సమీక్షించనుంది. పీపీపీ కింద పర్యాటక ప్రాజెక్టులను చేపట్టాలని నూతన టూరిజం పాలసీలో ప్రభుత్వం పేర్కొంది.

## మత్తెక్కిస్తున్న ఫరియా అబ్దుల్లా

టాలీవుడ్ హాట్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. జాతి రత్నాలు మూవీతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన టాలీవుడ్ హాట్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా హాట్ ఫోటోలు ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది. ట్రెండ్ అవుతున్న అందాల భామ ఫోటోలపై మీరు ఓ లుక్కేయండి.టాలీవుడ్ హాట్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. ఈ అమ్మడు జాతి రత్నాలు మూవీతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే బ్లాక్ బాస్టర్ హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఈ పొడుగు కాళ్ల సుందరి తొలి సినిమాతోనే స్టార్ ఇమేజ్ సొంతం చేసుకుంది.మొదటి సినిమా పాపను ఓవర్ నైట్ స్టార్ చేసిందని చెప్పొచ్చు. కానీ ఆమెకు సరైన అవకాశాలు మాత్రం రాలేదని చెప్పాలి. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్ మూవీలో ఫరియా చిన్న క్యామియో రోల్ చేశారు. అనంతరం బంగార్రాజు మూవీలో ఐటెం సాంగ్ చేశారు. సంతోష్ శోభన్ కి జంటగా నటించిన లైక్ షేర్ సబ్స్కైబ్ కనీస ఆదరణ దక్కించుకోలేదు. రావణాసుర, ఆ ఒక్కటీ అడక్కు వంటి పెద్ద పెద్ద మూవీల్లో నటించింది.



## తప్పు చేశాను.. క్షమించండి.. ఎట్టకేలకు సారీ చెప్పిన అలేఖ్య చిట్టి


గత వారంలో రోజులుగా సోషల్ మీడియాలో అలేఖ్య చిట్టి పికిల్స్ ఆడియో మెసేజ్స్ హల్చల్ చేస్తున్న సంగతి తెలిసిందే. రాజమండ్రికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెల్లు అలేఖ్య, సుమ, రమ్య కంచర్ల నాన్ వెజ్ పచ్చళ్ల వ్యాపారంతో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే. అయితే పచ్చళ్ల రేట్స్ ఎక్కువగా ఉన్నాయని అడిగిన ఓ కస్టమర్ పై అసభ్యకరమైన.. రాయడానికి వీలు లేని పదాలతో బూతులు తిడుతూ రిప్లై ఇచ్చింది అలేఖ్య. దీంతో ఒళ్లుమండిన ఆ కస్టమర్ వీరి బూతు పురాణాన్ని నెట్టింట షేర్ చేయగా.. క్షణాల్లోనే తెగ వైరలయ్యింది. నెట్టింట బాయ్ కాట్ అలేఖ్య చిట్టి పికిల్స్ అంటూ ట్రోల్స్, విమర్శలు రావడంతో దెబ్బకు వెబ్ సైట్ క్లోజ్ చేసి.. వాట్సాప్ డెలిట్ చేశారు అలేఖ్య సిస్టర్స్. అయినప్పటికీ ఈ వివాదం సద్దుమణగలేదు. దీంతో ఈ ముగ్గురు అక్కచెల్లెల్లు సారీ చెబుతూ సంజాయిషీ ఇచ్చుకున్నారు.ఇక ఈ వివాదానికి అసలు కారణమైన.. అదేనండి బూతులు తిడుతూ ఆడియో రిప్లై ఇచ్చిన అలేఖ్య క్షమాపణలు చెప్పాల్సిందే అంటూ నెటిజన్స్ డిమాండ్ చేశారు. ఆమె సమాధానం చెప్పాల్సిందే అంటూ కామెంట్స్, ట్రోల్స్ చేశారు. ఎట్టకేలకు ఇప్పుడు అలేఖ్య సారీ చెబుతూ ఓ వీడియో రిలీజ చేసింది.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# అదరగొడుతున్న పెద్ది గ్లింప్స్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని టీమ్ తాజాగా 'పెద్ది గ్లింప్స్' రిలీజ్ చేసింది. సినిమాలో రామ్‌చరణ్ పాత్ర ఏవిధంగా ఉండనుందో ఈవీడియోలో చూపించారు. మొత్తానికి మాస్ అవతార్‌లో చరణ్ లుక్ అదిరిపోయింది. అలాగే చరణ్ చెప్పిన డైలాగ్‌లు కూడా ఈలలు వేయించేలా ఉన్నాయి. ముఖ్యంగా గ్లింప్స్ చివర్లో చరణ్ కొట్టిన సిక్స్ షాట్ మాత్రం వావ్ అనిపించేలా ఉంది. ఇక ఈ సినిమాలో రామ్ చరణ్ రగడ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. మరి పెద్ది సినిమా ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూడాలి. అన్నట్టు గ్రామీణ నేపథ్యంలో క్రికెట్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రూపొందుతోన్నట్లు వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. రెహమాన్ ఈ చిత్రానికి స్వరాలు అందిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న ఇది విడుదల కానుంది.






## 'హరి హర వీరమల్లు' ప్రమోషన్స్ షురూ!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ది మోస్ట్ అవైటెడ్ మూవీ 'హరి హర వీరమల్లు'. ఈ చిత్రం మే 9, 2025న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది, పవన్ కళ్యాణ్ ఈ నెలాఖరు నాటికి తన బ్యాలెన్స్ షూటింగ్ పార్ట్ ను పూర్తి చేస్తారని తెలుస్తోంది. షూటింగ్‌ను ముగించడానికి పవన్ ఇప్పటికే డేట్స్ కూడా కేటాయించాడు. ఐతే, తాజా సమాచారం ప్రకారం, ఈ వారం నుంచి ఈ సినిమా ప్రమోషన్స్ ను దూకుడుగా ప్రారంభించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. కాగా డైరెక్టర్ జ్యోతి కృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో నిధి అగర్వాల్ తో పాటు బాబీ డియోల్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు మరియు నోరా ఫతేహి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రాబోయే తెలుగు చిత్రాల శ్రీరామ నవమి ప్రత్యేక పోస్టర్లు

